# **డిసెంబర్ 18 న మన్హట్టన్ యూఎస్ అటార్నీ విడుదల చేసిన ప్రకటన పై వచ్చిన ప్రశ్నకు సమాధానముగా విదేశీ ప్రవక్త సమాధానము :**

డిసెంబర్ 19, 2013

డిసెంబర్ 18 న మన్హట్టన్ యూఎస్ అటార్నీ విడుదల చేసిన ప్రకటన పై వచ్చిన ప్రశ్నకు సమాధానముగా విదేశీ ప్రవక్త ఈ క్రింది జవాబు ఇచ్చారు:

డిసెంబర్ 18 న మన్హట్టన్ యూఎస్ అటార్నీ విడుదల చేసిన ప్రకటన మేము చూసాము.

ఈ కేసు లో మనము ఒకే భాదితురాలు వుందన్న చిన్న నిజాన్ని మనసులో వుంచుకోవాలి. ఆ బాధితురాలు దేవయాని ఖోబ్రగదే – యునైటెడ్ స్టేట్స్ లో పని చేస్తున్న భారత దౌత్యాధికారి.

ఆమె మీద తీసుకున్న చర్య వియెన్నా కన్వెంషన్ ను అనుసరించి లేదు. ఇంగ్లిష్ భాష లో సాధరణంగా 'మర్యాద' గూర్చి వివరించిన ఏ రకమైన మర్యాదలు ఆ దౌత్యాధికారి ని విచారించిన విధానములో పాటించలేదు.

ప్రకటన లో చట్టము ముందు ధనికులు పేద వారు సమానమే నన్న మాటలు వున్నవి. ఇవి "దోషాన్ని" పరిష్కరించలేని అలంకారిక శబ్దాలే కాక, మన్హట్టన్ యూఎస్ అటార్నీకు ప్రత్యేకమైన చట్టము లో అది ఒక భాగము కూడా కాదు.

పైన చెప్పిన ప్రకటన భారత్ లో చట్టపరమైన విధానము వుందని గుర్తిస్తుంది. అయినా అది, నమ్మలేని విధముగా, మిస్ రిచర్డ్స్ కుటుంబాన్ని తరలించుట ఎందుకు అవసరమో మరియు వారి మీద తీసుకొనే చర్యల మీద వూహాగానాలు చేస్తుంది. ఈ యొక్క విశేషమైన స్వీకరణ లోని భావాన్ని భారత చట్ట విధానము పై మరియు భారతీయ చట్టాన్ని అమలు చేసే

అధికారులపై అది నిగూఢంగా చేస్తున్న వ్యాఖ్యలతో కలిపే కాకుండా ఇతర దేశ నాగారికుల బాధ్యతను విదేశీ ప్రభుత్వానికి సంబంధించిన లీగల్ అధికారులు వహించుతున్న పైనాన్ని కూడా కలిపి చాలా జాగ్రత్తగా విచారించాలి. భారత చట్ట విధానము ప్రకారము భారత పౌరుల మీద కేసులు నమోదు చేసి వున్నప్పుడు వారిని "తరలించే" హక్కు ఒక విదేశీ ప్రభుత్వానికి ఎక్కడ వుందని అడగాల్సిన అవసరం వున్నది.

"కేసులు పెండింగ్ లో వుండగా, భాధితులు, సాక్షులు మరియు వారి కుటుంబముల భద్రతను మరియు సురక్షతను నిర్ధారించుకోవాలని" మన్హట్టన్ యూఎస్ అటార్నీ ఆఫీసు పడుతున్న బలవంతపు పరిస్తితి ని ఈ ప్రకటన తెలియపరుస్తుంది.

ఖచ్చితముగా ఇందు వల్లే, భారత్ లో ముందునుంచే వున్న చట్ట పరమైన ప్రక్రియ ఇప్పటికే నడుస్తున్నపుడు, మొట్ట మొదట భారత్ లో న్యాయాన్ని తన మార్గము లో వెళ్ల నీయటము తన బాధ్యతగా మన్హట్టన్ యూఎస్ అటార్నీ తెలుసుకోవలసింది. ఇంకొక స్నేహపూర్వక మరియు ప్రజాస్వామ్యిక దేశములో జరుగుతున్న చట్ట పరమైన ప్రక్రియ లో ఈ విధముగా జోక్యం జరిగినప్పుడు, అది కేవలం జోక్యమే కాకుండా, జోక్యం చేసుకున్న దేశము యొక్క చట్ట విధానాల పై కూడా గంభీరమైన ఆందోళన మరియు ప్రశ్నలను లేవనెత్తుతుంది.

ఈ ప్రకటన కేవలము అసలు జరిగి వుండ కూడని చర్య ని తరువాత హేతుబద్ధీకరణ చేసే దిశలో మరో ప్రయత్నమని బాగా విచారించిన తరువాత మేము భావిస్తున్న అభిప్రాయము.